నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**లా నినాగా ఎల్‌నినో**

ప్రపంచ వ్యాప్తంగా విపరీత వాతావరణ పరిస్థితులు, రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలకు కారణమైన 2023-24 ఎల్‌నినో పరిస్థితులు ఈ ఏడాది 'లా నినా'గా మారనున్నట్టు వరల్డ్ మెటీయోరాలాజికల్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఎంవో) జూన్ 3న తెలిపింది. లా నినా పరిస్థితులు జూలై-ఆగస్టు మధ్య 50 శాతం, జూలై-సెప్టెంబర్ మధ్య 60 శాతం, ఆగస్టు-నవంబర్ మధ్య 70 శాతానికి పెరిగే అవకాశం ఉందని డబ్ల్యూఎంవో వెల్లడించింది.

nipuna
Every Wednesday Free Supplement
07.
7 ఆగస్టు 2024
పేజీలు 8

# తెలంగాణ రాష్ట్ర సమితి సింహగర్జన సభ ఎక్కడ జరిగింది?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఏర్పాటు

### గతవారం తరువాయి..

**100. బతుకమ్మ ఉత్సవాల్లో మొదటి రోజును ఏమని పిలుస్తారు?**
1) ఎంగిలిపూల బతుకమ్మ
2) సద్దుల బతుకమ్మ
3) తొలి ఉత్సవం
4) అటుకుల బతుకమ్మ

**101. కింది వారిలో నిజాంపై బాంబు వేసింది ఎవరు?**
1) జంగయ్య 2) నారాయణ పవార్
3) ప్రాణేశాచార్య 4) జీఎం షరాఫ్

**102. హైదరాబాద్ కౌలుదారీ వ్యవసాయ భూముల చట్టాన్ని ఎప్పుడు అమలు చేశారు?**
1) 1948 2) 1949
3) 1950 4) 1952

**103. పాయిగాలు అంటే ఎవరు?**
1) నిజాం రాజబంధువుల జాగీరులు
2) పూజారులకు ఇచ్చిన భూములు
3) సంస్థాన ప్రజలు చెల్లించే భూమి శిస్తు
4) రైతులు భూస్వాములకు చెల్లించాల్సిన రుణాలు

**104. నిజాం రాజ్యంలో ఎన్ని రకాల జాగీర్లు ఉండేవి?**
1) 5 2) 6 3) 7 4) 8

**105. ఏడుపాయల జాతరను ఏ రోజున నిర్వహిస్తారు?**
1) దీపావళి 2) శివరాత్రి
3) పౌర్ణమి 4) అమావాస్య

**106. ది నిజాం సబ్జెక్ట్ లీగ్‌ను ఎప్పుడు స్థాపించారు?**
1) 1935 2) 1942
3) 1919 4) 1925

**107. తెలంగాణ సాంస్కృతిక వేదిక ఎప్పుడు ఏర్పడింది?**
1) 1990 2) 1994
3) 1995 4) 1998

**108. కింది వాటిలో తెలంగాణ రాజకీయ ఐక్యకార్యాచరణ సమితిలో చేరని పార్టీ ఏది?**
1) న్యూ డెమోక్రసీ 2) బీజేపీ
3) కాంగ్రెస్ 4) ఎంఐఎం

**109. తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐక్యకార్యాచరణ సమితి అధ్యక్షుడిగా ఎవరు వ్యవహరించారు?**
1) నరేంద్ర రావు 2) దేవీ ప్రసాద్
3) స్వామిగౌడ్ 4) శ్రీనివాస్ గౌడ్

**110. తెలంగాణ ఏర్పాటును కోరుతూ ఢిల్లీలో పార్లమెంట్ ముందు ఆత్మహత్య చేసుకున్న యువకుడు?**
1) వేణుగోపాల్ రెడ్డి 2) యాదిరెడ్డి
3) ఇషాన్ రెడ్డి 4) శ్రీకాంతాచారి

**111. ముల్కీ నిబంధన కొనసాగింపు, రాజ్యాంగ సవరణపై సూచనలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ ఏది?**
1) లలిత్ కమిటీ
2) వశిష్ట భార్గవ కమిటీ
3) వాంఛూ కమిటీ 4) సెతల్వాడ్ కమిటీ

**112. 2005లో కేంద్రం తెలంగాణ ఏర్పాటు విషయంలో విస్తృతమైన సంప్రదింపుల కోసం ఎవరి అధ్యక్షతన ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది?**
1) ప్రణబ్ ముఖర్జీ 2) శరద్‌పవార్
3) షిండే 4) చిదంబరం

**113. 'తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్' అనే పుస్తకాన్ని రచించిందెవరు?**
1) మల్లెపల్లి లక్ష్మయ్య 2) వీ ప్రకాశ్
3) ప్రొ. జయశంకర్ 4) శ్రీధర్ దేశ్ పాండే

**114. నిజామాబాద్ జిల్లా ఏ కళకు పుట్టినిల్లు?**
1) కూచిపూడి 2) చిందు భాగవతం
3) రేల నృత్యం 4) గొరవయ్య నృత్యం

**115. 'మా గూడెంలో మా రాజ్యం' అని నినదించిన గిరిజన నాయకుడు ఎవరు?**
1) సవరం ఎల్లయ్య 2) రాంజీ గోండు
3) కుమ్రం భీం 4) దండసేనుడు

**116. తెలంగాణ రాజకీయ ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు ఎవరు?**
1) ప్రొ. కోదండరాం 2) స్వామిగౌడ్
3) ప్రొ. జయశంకర్ 4) మల్లేపల్లి లక్ష్మయ్య

**117. తెలంగాణ రాష్ట్ర సమితి సింహగర్జన సభ ఎక్కడ జరిగింది?**
1) కరీంనగర్ 2) నల్లగొండ
3) వరంగల్ 4) హైదరాబాద్

**118. నిజాం ప్రభుత్వం మొదటి సివిల్ సర్వీస్ పరీక్షను ఎప్పుడు నిర్వహించింది?**
1) 1884 2) 1888
3) 1885 4) 1886

**119. సాలార్‌జంగ్ జిలాబందీ పద్ధతిని ఎప్పుడు ప్రవేశ పెట్టాడు?**
1) 1862 2) 1863
3) 1865 4) 1867

**120. పెద్ద మనుషుల ఒప్పందం ఎప్పుడు జరిగింది?**
1) 1956, ఫిబ్రవరి 20
2) 1956, మార్చి 20
3) 1956, ఏప్రిల్ 20
4) 1956, మే 20

**121. నిజాం ఉస్మాన్ అలీఖాన్ ఉద్యోగాల్లో ముల్కీలనే నియమించాలని ఎప్పుడు ఫర్మానా జారీ చేశాడు?**
1) 1917, నవంబర్ 27
2) 1919, నవంబర్ 16
3) 1919, డిసెంబర్ 9
4) 1919, డిసెంబర్ 12

**122. నిజాం మహబూబ్ అలీఖాన్ స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొంటూ ఎప్పుడు జరిదా (గెజిట్) జారీ చేశాడు?**
1) 1882 2) 1884
3) 1885 4) 1888

**123. హైదరాబాద్ రిఫార్మ్స్ సంస్థను ఎప్పుడు నెలకొల్పారు?**
1) 1916 2) 1918
3) 1921 4) 1925

**124. 'హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్' అనే నినాదాన్ని ఇచ్చిందెవరు?**
1) హైదరాబాద్ ముల్కీ రక్షణ సమితి
2) హితరక్షణ సమితి
3) నిజాం సబ్జెక్ట్ లీగ్
4) హైదరాబాద్ ఉద్యోగ సమితి

**125. హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్యకు మరో పేరు?**
1) ఆపరేషన్ హైదరాబాద్
2) గొడ్డార్డ్ ప్లాన్ 4) చౌదరి ప్లాన్
4) రజాకార్ ప్లాన్

**126. హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ జేఎన్ చౌదరి ప్రభుత్వం సర్ఫేఖాస్ భూములను రద్దు చేస్తూ ఎప్పుడు ఫర్మానా జారీ చేసింది?**
1) 1948, సెప్టెంబర్ 27
2) 1948, డిసెంబర్ 18
3) 1949, జనవరి 27
4) 1949, ఫిబ్రవరి 6

**127. హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంకే వెల్లోడి ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టారు?**
1) 1950, జనవరి 26
2) 1950, జనవరి 8
2) 1950, జనవరి 15
4) 1949, డిసెంబర్ 1

**128. ముల్కీ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైంది?**
1) 1952, జూన్ 27
2) 1952, జూలై 26
3) 1952, ఆగస్టు 8
4) 1952, నవంబర్ 7

**129. ఆంధ్ర రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది?**
1) 1953, సెప్టెంబర్ 8
2) 1953, అక్టోబర్ 1
3) 1953, నవంబర్ 1
4) 1953, డిసెంబర్ 1

**130. బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం జీవో 36ను ఎప్పుడు విడుదల చేసింది?**
1) 1969, జనవరి 2
2) 1969, జనవరి 18
3) 1969, జనవరి 21
4) 1969, జనవరి 30

**131. కింది వాటిని కాలానుక్రమంగా అమర్చండి?**
ఎ. వశిష్ట భార్గవ కమిటీ
బి. జస్టిస్ జగన్మోహన్ రెడ్డి కమిటీ
సి. కుమార్ లలిత్ కమిటీ
డి. వాంఛూ కమిటీ
1) ఎ, బి, సి, డి 2) బి, సి, ఎ, డి
3) సి, ఎ, బి, డి 4) ఎ, సి, బి, డి

**132. 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో బర్తరఫ్ అయిన తెలంగాణ ఎన్‌జీవో నాయకుడు ఎవరు?**
1) శ్రీధర్ రెడ్డి 2) కేఆర్ ఆమోస్
3) పీ నర్సింగరావు 4) అంజయ్య

**133. గన్‌పార్క్ వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారక స్తూపాన్ని రూపొందించింది ఎవరు?**
1) గంగాధర్ 2) దయాకర్
3) ఎక్కా యాదగిరి రావు
4) గోవింద్ సింగ్

**134. 1969 తెలంగాణ ఉద్యమకాలంలో తెలంగాణలో ఫ్లాగ్ డే ను ఎప్పుడు నిర్వహించారు?**
1) 1969, జూలై 12
2) 1969, జూలై 7
3) 1969, ఆగస్టు 12
4) 1969, సెప్టెంబర్ 18

**135. 1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి ఎన్ని స్థానాల్లో గెలిచింది?**
1) 9 2) 10 3) 11 4) 12

**136. 1968-69 తెలంగాణ ఉద్యమకాలంలో తెలంగాణ పరిరక్షక దినాన్ని ఏ రోజున పాటించారు?**
1) 1968, జూన్ 18
2) 1968, డిసెంబర్ 9
2) 1968, జూలై 10
4) 1968, జనవరి 27

**137. జగన్ మిత్ర మండలిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
1) 1903 2) 1904
3) 1905 4) 1906



**138. జయభారత్ రెడ్డి కమిటీని ఎప్పుడు నియమించారు?**
1) 1983 2) 1984
3) 1985 4) 1986

**139. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను ఎప్పుడు జారీ చేశారు?**
1) 1974 2) 1975
3) 1978 4) 1980

**140. వరంగల్ డిక్లరేషన్ ఎప్పుడు జరిగింది?**
1) 1995 2) 1996
3) 1997 4) 1999

**141. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు 2009, డిసెంబర్ 9న ప్రకటించింది ఎవరు?**
1) చిదంబరం 2) ప్రణబ్ ముఖర్జీ
3) సుశీల్ కుమార్ షిండే 4) ఆంటోని

**142. తెలంగాణ ధూంధాం మొదటి ప్రదర్శన ఎక్కడ జరిగింది?**
1) సిద్దిపేట 2) సిరిసిల్ల
3) నిజామాబాద్ 4) కామారెడ్డి

**143. కింది అంశాలను జతపర్చండి?**
1. గూడ అంజయ్య — ఎ. పల్లె కన్నీరు పెడుతుందో
2. విమలక్క — బి. తయ్యుందత్తయ్యం
3. గోరేటి వెంకన్న — సి. ఆడుదాం డప్పుల్లా దరువెయ్ రా
4. వరంగల్ శ్రీను — డి. ఊరు మనదిరా
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
3) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
4) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**144. కింది వారిలో ఎవరికి తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో భాగస్వామ్యం లేదు?**
1) ప్రతాప్ కిశోర్
2) ఆచార్య గంగాధర్
3) బీఎస్ రాములు
4) పసునూరి దయాకర్

**145. కింది వాటిని జతపర్చండి.**
1. సుద్దాల హనుమంతు — ఎ. రాజిగా ఒరే రాజిగా
2. గూడ అంజయ్య — బి. పల్లెటూరి పిల్లగాడ పసులుగాసే మొనగాడ
3. అందెశ్రీ — సి. రాతిబొమ్మల్లోనా కొలువైన శివుడా
4. మిట్టపల్లి సురేందర్ — డి. సూడ చక్కాని తల్లి సుక్కల్లో జాబిల్లి
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
3) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

**146. తెలంగాణ విద్యావంతుల వేదిక ఎప్పుడు ఏర్పడింది?**
1) 2001 2) 2004
3) 2007 4) 2010

**147. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభ ఎప్పుడు ఆమోదించింది?**
1) 2014, ఫిబ్రవరి 12
2) 2014, ఫిబ్రవరి 20
3) 2014, ఫిబ్రవరి 18
4) 2014, ఫిబ్రవరి 22

**148. తెలంగాణ రాష్ట్రం ఎప్పుడు ఆవిర్భవించింది?**
1) 2014, మే 2
2) 2014, జూన్ 1
3) 2014, జూన్ 2
4) 2014, జూన్ 3

**149. హిత రక్షణ సమితిని స్థాపించింది ఎవరు?**
1) హయగ్రీవాచారి 2) రామాచారి
3) నరేంద్రా చారి 4) మాధవాచారి

**150. కింది వాటిని జతపర్చండి.**
1. కోయ నృత్యం — ఎ. గోండు పురుషులు చేస్తారు
2. థింసా నృత్యం — బి. కోయ స్త్రీ, పురుషులు చేస్తారు
3. గుస్సాడి నృత్యం — సి. కోయ పురుషులు మాత్రమే చేస్తారు
4. కుర్రు నృత్యం — డి. రాజ్‌గోండుల్లోని స్త్రీ, పురుషులు చేస్తారు
1) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
4) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 100-1, | 101-2, | 102-3, | 103-1, |
| 104-2, | 105-2, | 106-1, | 107-4, |
| 108-4, | 109-3, | 110-2, | 111-3, |
| 112-1, | 113-3, | 114-2, | 115-3, |
| 116-1, | 117-1, | 118-1, | 119-3, |
| 120-1, | 121-2, | 122-4, | 123-3, |
| 124-3, | 125-2, | 126-4, | 127-1, |
| 128-2, | 129-2, | 130-3, | 131-2, |
| 132-2, | 133-3, | 134-1, | 135-2, |
| 136-3, | 137-4, | 138-2, | 139-2, |
| 140-3, | 141-1, | 142-4, | 143-2, |
| 144-1, | 145-4, | 146-2, | 147-3, |
| 148-3, | 149-2, | 150-1. | |

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్

